


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
ఆగస్టు 23, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## నేటి అధికార కాంగ్రెస్ పార్టీ కీలక భేటీ

- నేటి అధికార కాంగ్రెస్ పార్టీ కీలక భేటీలో నిర్ణయం
- 'స్థానిక' ఎన్నికలు, 42 శాతం రిజర్వేషన్లుపై చర్చ
- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, ఓటు చోరీ, యూరియా అంశాలపై కూడా...
- మరోమారు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరే అవకాశం
- రాజకీయ వ్యవహారాల కమిటీతో పాటు పీసీసీ సలహా కమిటీ సమావేశం కూడా



## 25న రాష్ట్ర కేబినెట్ భేటీ

- స్థానిక సంస్థల ఎన్నికల తేదీలు ఖరారు చేసే అవకాశం
- అసెంబ్లీ వర్షాకాల సమావేశాల నిర్వహణపైనా నిర్ణయం
- కాళేశ్వరం కమిషన్, పంట నష్టపరిహారంపై నిర్ణయం తీసుకొనే అవకాశం
- ఈ నెల 29 నుంచి లేదా సెప్టెంబర్ మొదటి వారంలో అసెంబ్లీ భేటీ?



## నేరగాళ్లు జైలు నుంచి పరిపాలించాలా?

- ఊచలు లెక్కిస్తూ ఫైళ్లపై సంతకాలు చేస్తున్నారంటే మనం చింతించాలి
- చొరబాటుదార్లపై చర్యలు తీసుకుంటే మీకు ఉలుకెందుకు?
- ప్రతిపక్షాలపై ప్రధాని మోదీ ఆగ్రహం
- బిహార్, బెంగాల్‌లో పర్యటించిన ప్రధాని



గయాజీ: అవినీతికి పాల్పడి జైలుపాలైన ప్రజాప్రతినిధులను పదవుల నుంచి తప్పించడానికి చట్టం తీసుకొస్తామంటే ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశ్నించారు. అధికారం వెలగబెడుతున్న వ్యక్తులు జైలుకెళ్లి, అక్కడి నుంచే పరిపాలన సాగిస్తున్న పరిస్థితులు చూసి మనం నిజంగా బాధపడాలని అన్నారు. ఒకవైపు ఊచలు లెక్కిస్తూ మరోవైపు ఫైళ్లపై సంతకాలు చేస్తున్నారంటే మనం చింతించాలని చెప్పారు. అలాంటి వ్యక్తులు(ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ) రాజ్యాంగ విలువలను హేళన చేస్తున్నారని ధ్వజమెత్తారు. నేరగాళ్లు జైలు నుంచే పరిపాలన చేస్తామంటే మనం చూస్తూ ఉండిపోవాలా? అని నిలదీశారు. 11 ఏళ్ల మా పాలనలో ఎలాంటి అవినీతి మరక లేదని గర్వంగా చెబుతున్నామని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ సర్కార్ పాలనలో ఎన్నో కుంభకోణాలు జరిగాయని, బిహార్‌లో ఆర్జేడీ అవినీతి బాగోతాలు ప్రతి ఒక్కరికీ తెలుసని చెప్పారు. అందుకే అవినీతి ముఖ్యమంత్రులు వరుసగా 30 రోజులు జైల్లో ఉంటే పదవి నుంచే తొలగించేలా చట్టం తీసుకురావాలని నిర్ణయించామని, ప్రధానమంత్రి సైతం వరుసగా 30 రోజులు జైల్లో ఉంటే పదవి నుంచి దిగిపోవాల్సిందేనని స్పష్టంచేశారు. ఒక సాధారణ ప్రభుత్వ ఉద్యోగి ఏదైనా తప్పుచేసి 50 గంటలు జైల్లో ఉంటే పోస్టు నుంచి తొలగిస్తారని, మరి ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, మంత్రులను ఎందుకు వదిలిపెట్టాలి? అని ప్రశ్నించారు. తాము తీసుకొస్తున్న కఠినమైన చట్టాన్ని కాంగ్రెస్, ఆర్జేడీ సహా ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయని, చేసిన పాపాలకు శిక్ష పడుతుందని భయపడుతున్నాయని విమర్శించారు. నేరగాళ్లు ఉండాల్సింది జైల్లోనే తప్ప పదవుల్లో కాదన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీలు అధికారంలో ఉన్నప్పుడు జనం సొమ్ముతో బొజ్జలు నింపుకున్నాయని నిప్పులు చెరిగారు. ప్రధాని మోదీ శుక్రవారం బిహార్, పశ్చిమ బెంగాల్‌లో పర్యటించారు. బిహార్‌లోని గయాజీ జిల్లాలో రూ.13,000 కోట్ల

(మిగతా 2వ పేజీలో)

## సురవరం సుధాకర్‌రెడ్డి కన్నుమూత

**వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో తుదిశ్వాస విడిచిన సీపీఐ అగ్రనేత**

- విద్యార్థి దశ నుంచే వామపక్ష ఉద్యమాలతో అనుబంధం
- పార్టీలో వివిధ హెూదాల్లో సేవలు.. ప్రధాన కార్యదర్శిగానూ బాధ్యతలు
- సురవరం మృతిపై సీఎం రేవంత్, కేసీఆర్, పలువురు ప్రముఖులు, పార్టీ నేతల సంతాపం

హైదరాబాద్ : కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డి(83) శుక్రవారం రాత్రి కన్నుమూశారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతోసుధాకర్‌రెడ్డి మరణించినట్లు కుటుంబసభ్యులు, పార్టీ నాయకులు తెలిపారు. ఆయనకు భార్య విజయలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. సుధాకర్‌రెడ్డి గతంలో పార్టీలో అత్యున్నత పదవి అయిన ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. నల్లగొండ నుంచి రెండుసార్లు ఎంపీగా విజయం సాధించారు. సురవరం మృతిపై

(మిగతా 2వ పేజీలో)





## సమాజం సిగ్గుతో తలదించుకోవాలి

- 'కేబుల్' విద్యుదాఘాత మరణాలపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు
- పుట్టిన రోజునే తండ్రి చితికి కొడుకు నిప్పుపెట్టాల్సిన పరిస్థితా?
- దీనికి బాధ్యులెవరో ప్రభుత్వం చెప్పాలి.. అనుమతిలేని కేబుళ్లను తొలగించాల్సిందే
- ఎయిర్‌టెల్ పిటిషన్‌పై జస్టిస్ నగేశ్ భీమపాక ఆదేశం

హైదరాబాద్: పుట్టిన రోజునే తండ్రికి కొడుకు తలకొరివి పెట్టాల్సిన పరిస్థితి చోటుచేసుకున్నందుకు సమాజం సిగ్గుతో తలదించుకోవాలని హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. తల్లిదండ్రులతో కేక్ కట్ చేయాల్సిన తొమ్మిదేళ్ల బాలుడు కన్నీటిపర్యంతం కావడం తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేసింది. బాలుడి హృదయం పగిలిపోయిందని.. దీనికి బాధ్యులెవరో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ప్రతి ఒక్కరూ దీనికి బాధ్యత వహించాల్సిందేనని అభిప్రాయపడింది. వైర్లతో విద్యుత్ స్తంభాలు, మామూళ్లతో కొందరి జేబులు బరువెక్కి కిందకు వంగుతున్నాయని చురకలంటించింది. అనుమతి లేని కేబుళ్లను వెంటనే

(మిగతా 2వ పేజీలో)

## వీడిన మిస్టరీ..

**కూకట్‌పల్లి బాలిక హత్య కేసులో వెలుగులోకి సంచలన విషయాలు**

- పక్క భవనంలో చోరీ కోసం స్కెచ్చేసిన టెన్త్ కుర్రాడు
- చోరీ అనంతరం గ్యాస్ లీక్ చేసి ఆ ఇంటికి నిప్పంటించాలని కుట్ర
- దొంగతనం చేస్తుండగా బాలిక చూడటంతో పట్టుబడిపోతానన్న భయంతో హత్య
- వెంట తెచ్చుకున్న కత్తితో సుమారు 20 సార్లు పొడిచి ఇంట్లోకి పరార్
- బాలిక తండ్రిపైనే అనుమానం వచ్చేలా పోలీసులను తప్పుదోవ పట్టించిన వైనం



హైదరాబాద్/మూసాపేట: ఆ బాలుడికి క్రికెట్ బ్యాట్‌పై మక్కువ... ఎన్నిసార్లు అడిగినా తల్లిదండ్రులు కొనివ్వలేదు... పక్క భవనంలోని స్నేహితుడి ఇంటి నుంచి ఆ బ్యాట్ చోరీకి స్కెచ్ వేశాడు. ఒకవేళ బ్యాట్ కనిపించకపోతే అందినకాడికి డబ్బు దోచుకొని ఆ సొమ్ముతో బ్యాట్ కొనుక్కుందామనుకున్నాడు. చోరీ అనంతరం ఇంటిని గ్యాస్ లీక్‌తో తగలబెట్టాలని వచ్చీరాని ఆంగ్లంలో ఓ పేపర్‌పై రాసుకొని మరీ కుట్రపన్నాడు. అయితే చోరీ చేస్తుండగా ఆ ఇంటి యజమాని కుమార్తె చూడటంతో తప్పించుకోవడం కోసం ఆమెను దారుణంగా

(మిగతా 2వ పేజీలో)


## 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్






జనవరి 15లోగా యాదాద్రి జాతికి

## కాళేశ్వరం నివేదికపై స్టే ఇవ్వలేం



# మన ఊరు మన వ్యాపారం

# మార్వాడీ గో బ్యాక్ అంటూ వ్యాపారుల నిరసన ర్యాలీ

## చౌటుప్పల్ క్లాత్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి శ్యామ్

## మార్వాడీలు తెలంగాణ పల్లెల్లోకి చొరబడి స్థానిక వ్యాపారుల ఉపాధిని కొల్లగొడుతుండ్రు

## జేఏసీ పిలుపు మేరకు పట్టణ కేంద్రంలో స్వచ్ఛందంగా షాపులు బంజేసిన స్థానికులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 22 : మార్వాడి వ్యాపారి హటావో తెలంగాణ వ్యాపారి బచావో అంటూ ఓయూ జెఏసి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా (మార్వాడి గో బ్యాక్) నినాదం ఇవ్వడంతో శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంధు నిర్వహించి, నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ వ్యాపార సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ క్లాత్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి శ్యామ్, మాజీ అధ్యక్షులు తడక నరసింహ నేత మాట్లాడుతూ.. గతంలో తెలంగాణను ఆంధ్ర పాలకులు దోచేస్తే, ఇప్పుడు గుజరాత్ రాజస్థానీ మార్వాడీలు దోచేస్తున్నారని అన్నారు. ఇది తెలంగాణ వ్యాపారులను దెబ్బతీస్తూ, గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించిన మార్వాడీ లు అనేక వ్యాపారాలు చేస్తూ రాష్ట్రంలో స్థానిక వ్యాపారుల పొట్టగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వాళ్ల పెద్ద పెట్టుబడుల ధాటికి తట్టుకోలేక రాష్ట్రవ్యాప్తంగా చిరు వ్యాపారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు.తెలంగాణ పండగల స్ఫూర్తిని మార్వాడీలు దెబ్బతీస్తున్నారని,ఆహార ఉత్పత్తులు, సరుకుల కల్తీ దందాలో 97 శాతం మార్వాడీలే ఉన్నారని ఆరోపించారు. ముఖ్యంగా హైదరాబాద్ కు కూత వేటులో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో పూర్తిగా మార్వాడీలు అనేక వ్యాపారాలను విస్తరించుకోవడంతో, ఎన్నో సంవత్సరాలుగా వ్యాపారాలను నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న స్థానికులమైన మేము మార్వాడీల వల్ల తమ జీవనం గడవలేకపోతుందని, మునుముందు తమ వ్యాపారాలు కొనసాగుతాయా లేవో నన్న నమ్మకం కూడా కలగడం లేదని తెలిపారు. ఇది పట్టణ కేంద్రాలలోనే కాదు, తెలంగాణలోని అన్ని గ్రామీణ ప్రాంతాలలో కూడా మార్వాడీలు విస్తరిస్తూ అన్ని రకాల వ్యాపారాలను కబ్జా చేస్తున్నారని అన్నారు. నాణ్యత లేని నాసిరకం వస్తువులను అమ్ముతూ ఈ ప్రాంత వ్యాపారస్తులను పరోక్షంగా దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్వాడీల విస్తరణతో స్థానిక యువత ఉపాధి కోల్పోతున్నారని ఆరోపించారు. మార్వాడి షాపులలో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించకుండా వారి ప్రాంతాల నుంచి మనుషులను తీసుకువచ్చి లేబర్లుగా పెట్టుకుంటున్నారని అన్నారు. ఇది ఇలాగే కొనసాగితే తెలంగాణ ప్రజల మనుగడకు ముప్పు



కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ.. తెలంగాణ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో అన్ని స్థానిక వ్యాపార సంస్థలను స్వచ్ఛందంగా బంధు చేసి, నిరసన వ్యక్తం చేశామని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మార్వాడీలు తెలంగాణ పల్లెల్లోకి చొరబడి స్థానిక వ్యాపారుల ఉపాధిని దెబ్బ తీయకుండా చూడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ నిరసన ర్యాలీలో క్లాత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుంకి గణేష్, గౌరవ అధ్యక్షులు జిల్లా చంద్రయ్య, ఉపాధ్యక్షులు పులిపాటి చిరంజీవి, సహాయ కార్యదర్శి పున్న రామకృష్ణ, కోశాధికారి మసనం యాదగిరి, కార్యవర్గ సభ్యులు బాష్పాల జగదీష్, గంజి రవి, రావుల ముత్యాలు, ఇమ్మడి కిషోర్, గోశిక స్వామి, పున్న సత్యనారాయణ, పిల్లలమర్రి అశోక్, జిల్లా బిక్షం, హరి శంకర్, పెద్దగోని రమేష్ వీరితోపాటు మిగతా వ్యాపారస్తులు కూడా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు..



# ఆభరణాల తయారీలో మార్వాడీలు మోసపూరితంగా వ్యవహరిస్తారు

## చౌటుప్పల్ మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు కందుకూరు కిషోర్‌కుమార్

## ప్రజలు స్థానిక స్వర్ణకారులను నమ్మండి వారికి ఉపాధి కల్పించండి.

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 22 : ఆభరణాల తయారీలో మార్వాడీలు మోసపూరితంగా వ్యవహరిస్తారని చౌటుప్పల్ మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు కందుకూరు కిషోర్ కుమార్ ఆరోపించారు. ఓయూ జెఏసి పిలుపుమేరకు "మార్వాడి గో బ్యాక్" అనే నినాదంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని వ్యాపారస్తులు పాటించిన బంద్ లో చౌటుప్పల్ మండల స్వర్ణకారుల సంఘం సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మండల అధ్యక్షులు కందుకూరు కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి మార్వాడీలు పాన్ బ్రోకర్ పేరుతో ప్రవేశించి,నేడు వారు పెద్ద పెద్ద జువెలరీ షాప్ లను నడిపిస్తూ,ఇక్కడ స్థానికంగా ఉండే స్వర్ణకార కుటుంబాల పొట్ట కొడుతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు.మాకు చేతిలో పని లేకుండా పోయిందని,పోనీ వారి షాపులలో పని చేద్దామంటే మాకు ఎవరు పని ఇవ్వరని వాపోయారు. మార్వాడీలు ప్రజలను నమ్మించి తమ నగలను వారి షాపుల్లో కుదువ పెట్టుకొని చెప్పా పెట్టకుండా రాత్రికి రాత్రి జెండా ఎత్తేసిన సంఘటనలు రాష్ట్రం వ్యాప్తంగా ఎన్నో చోటు చేసుకుంటున్నాయన్నారు.ఇప్పటికైనా చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు మార్వాడీలు చేస్తున్న మోసాలను గమనించి,స్థానికంగా ఉండే మన స్వర్ణకారులకు పని కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి ముటుకుల్లోజు శ్రవణ్,జిల్లా ఉపాధ్యక్షులు సుంకోజు సంపూర్ణ చారి,సభ్యులు వెంకటాచారి, దాసోజు భిక్షమాచారి,మారోజు పాండు,చొల్లేటి శ్రీను, మల్లికార్జున్,ప్రదీప్, నగేష్, రామాచారి, నరసింహ చారి,కృష్ణ,పాండు,సిహెచ్. బిక్షమాచారి తదితరులు పాల్గొన్నారు..

# రామంతపూర్ లో విద్యుత్ ఘాతంపై

# తెలంగాణ విద్యుత్ బోర్డు స్పందించాలి

## కృష్ణాష్టమి వేడుకలో నిర్లక్ష్యం వహించిన విద్యుత్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

## విద్యుత్ బోర్డు తక్షణమే స్పందించకపోతే విద్యుత్ సౌధాను ప్రజాసంఘాలతో ముట్టడిస్తాం

## దాసు సురేష్ వ్యవస్థాపక అధ్యక్షులు బిసి రాజ్యాధికార సమితి

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో జరిగిన దుర్ఘటనలో మృతి చెందిన రుద్ర వికాస్, కృష్ణ యాదవ్, సురేష్ యాదవ్ లతో పాటు ఇతర మృతుల కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వం పెద్ద మనసుతో ఆదుకోవాలని బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రభుత్వాన్ని కోరారు. రామంతాపూర్లోని మృతుల కుటుంబాలను పద్మశాలి, యాదవ కులసంఘ సభ్యులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. జరిగిన ఘటన దురదృష్టకరమని విద్యుత్ అధికారులు, డిస్ట్రిబ్యూషన్ కంపెనీల నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం సంభవించిందని స్థానిక నేత రాపోలు భిక్షమయ్య తెలిపారు. ప్రమాదఘటన గురించి దాసు సురేశ్ బాధిత కుటుంబాలతో మాట్లాడి వారికి న్యాయం జరిగే వరకు బిసి రాజ్యాధికార సమితి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో ఫోన్లో మాట్లాడి బాదిత కుటుంబాలకు అండగా ఉండాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రి దృష్టికి స్వయంగా తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా ఉంటానని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,బాధిత కుటుంబ సభ్యులకు, స్థానిక కుల సంఘాల నాయకులకు, బిసి రాజ్యాధికార సమితి నాయకులకు హామీ ఇచ్చారు. తదనంతరం దాసు సురేష్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల సహాయాన్ని కంటి తుడుపు చర్యగా అభివర్ణించారు.. బాధిత కుటుంబం తాము చేయని తప్పుకు కఠిన శిక్షను అనుభవించాల్సి వస్తుందని, ప్రభుత్వం చనిపోయిన కుటుంబాలకు 50 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి విద్యుత్ శాఖలో ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు, పిల్లలకు చదువుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థల అలసత్వం వల్ల ప్రమాదం సంభవించి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ కనీసం బాధిత కుటుంబాల పరామర్శకు సైతం రాకపోవడం అమానవీయం అన్నారు. విద్యుత్ బోర్డ్ వెంటనే స్పందించి బాదిత కుటుంబాలను ఆదుకోకపోతే విద్యుత్ సౌధాను ముట్టడిస్తామని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా ఉండటానికి



విద్యుత్ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొండ కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి సిరిశాల విజయ ప్రకాష్, కోశాధికారి కొంగరిబాలచంద్రయ్య, మాజీ ప్రెసిడెంట్ రాపోలు బిక్షమయ్య,మాజీ జనరల్ సెక్రెటరీ సిహెచ్ గోపి,సహాయ కార్యదర్శి రాపోలు శేఖర్, సంయుక్త కార్యదర్శి గజం మురళి,కార్య నిర్వాహక సభ్యులు సంఘం వేణు, కార్యవర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి, ఉలుగొండ నారాయణదాసు, పండాల నర్సిములు,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రైవేట్ పాఠశాలల చైర్మన్ పివి రామనర్సయ్య, క్రమశిక్షణ కమిటీ చైర్మన్, వనం యాదగిరి, దేవస్థాన కమిటీ చైర్మన్ జన్ను వెంకటయ్య, ఫౌండర్,సకినాల కృష్ణ ఫౌండర్, తదితరులు పాల్గొన్నారు.



## నేడు చందానగర్ అంబేద్కర్ భవన్ కు

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : చందానగర్ జిహెచ్ఎంసి కళ్యాణ మండపం అంబేద్కర్ ఫంక్షన్ హాల్‌లో వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల సభ జరగనుంది. ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగంలో ఉపేంద్ర మాదిగ, ఏంఆర్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6 వేలు, చేయూత పెన్షన్ 4 వేలు తక్షణం పెంచాలి. లేదంటే సెప్టెంబర్ 9న హైదరాబాదు పరేడ్ గ్రౌండ్ లో లక్షలాది మందితో పెన్షన్ దారుల గర్జన మహాసభ నిర్వహిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఇంచార్జి శామ్లెట్ గణేష్ మాదిగ, సీనియర్ నాయకులు ఐత రమేష్ మాదిగ, వికలాంగు లు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీతా, బీడీ కార్మికులు సహా పెన్షన్ దారులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ శేరిలింగపల్లి ఇంచార్జి శామ్లెట్ గణేష్ మాదిగ, సీనియర్ నాయకులు ఐత రమేష్ మాదిగ, మాదాపూర్ పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి అధికార కాంగ్రెస్ పార్టీ కీలక భేటీ

తమ వైఖరిని అధికారికంగా ప్రకటించనుంది. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లతోపాటు రాష్ట్ర మంత్రులు, రాజకీయ వ్యవహారాలు, సలహా కమిటీ సభ్యులు హాజరుకానున్నారు. గాంధీభవన్ వర్గాల ద్వారా తెలిసిన సమాచారం ప్రకారం ఐదారు కీలకాంశాలపై రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలు చర్చించనున్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే విషయంలో హైకోర్టు తీర్పు నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యల గురించి నిర్ణయం తీసుకోనున్నారు. దీనికి ముడిపడి ఉన్న బీసీల రిజర్వేషన్లను అమలు చేసే విషయంలో పార్టీ ఎలాంటి వైఖరి తీసుకోవాలన్న దానిపై కూడా నేతలు చర్చించనున్నారు. అయితే, బీసీలకు రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గేది లేదని, చట్టపరంగా కల్పించలేని పక్షంలో పార్టీపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చే అంశంపై నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. బీసీ రిజర్వేషన్ల విషయంలో తమ చిత్తశుద్ధిని ప్రజలకు వివరించడంతోపాటు ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు అనుసరిస్తున్న ద్వంద్వ, అస్పష్ట వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా మరోమారు అసెంబ్లీని సమావేశపర్చాలని ప్రభుత్వాన్ని కోరే అంశాన్ని కూడా చర్చించనున్నారు. అయితే, ఈ విషయంలో పీఏసీలోని అందరి సభ్యుల అభిప్రాయాలను తీసుకొని, మెజారిటీ సభ్యుల అభిప్రాయం మేరకు పార్టీ పరంగా నిర్ణయం తీసుకోవాలని ఇప్పటికే టీపీసీసీ నిర్ణయించింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, ఏఐసీసీ పిలుపు మేరకు ఓటు చోరీ అంశంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే వ్యూహాలు, పార్టీ సంస్థాగత బలోపేతం, పెండింగ్‌లో ఉన్న గ్రామ, మండల, జిల్లా పార్టీ కమిటీల నియామకం, రాష్ట్రంలో యూరియా కొరత, ప్రతిపక్ష పార్టీల వైఖరి తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చ జరగనుందని సమాచారం.

## 25న రాష్ట్ర కేబినెట్ భేటీ

ఈ ఎన్నికల తేదీలను మంత్రివర్గం ఖరారు చేసే అవ కాశం ఉంది. శనివారం జరిగే కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో వెల్లడయ్యే అభిప్రాయాలకు అనుగుణంగా కేబినెట్‌లో స్థానిక ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల తేదీలు కూడా ఈ సమావే శంలోనే ఖరారు కానున్నాయి. ఈ నెల 29 నుంచి లేదంటే సెప్టెంబర్ మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సమావేశాలు వారం పాటు నిర్వహిస్తారని, కాళేశ్వరం ప్రాజెక్టు పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన అంశాలే ఎజెండాగా సమావేశాలు ఉంటాయని తెలిసింది. ఘోష్ కమిషన్ నివేదికపై తీసుకోవాల్సిన చర్యలు, హైకోర్టు లో కౌంటర్ దాఖలుపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి.

# జనవరి 15లోగా యాదాద్రి జాతికి అంకితం

హైదరాబాద్: రానున్న జనవ రి 15 నాటికి 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సా మర్థ్యం కలిగిన యాదాద్రి పవర్ ప్లాంట్ ను జా తికి అంకితం చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భ ట్టి విక్రమార్క ప్రకటించారు. 2022 అక్టోబర్‌లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పర్యావరణ అనుమతుల పై స్టే ఇవ్వగా దాదాపు రెండు సంవత్సరాల పా టు నాటి పాలకులు యాదాద్రి పవర్ ప్లాంట్ ప నుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని డి ప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. శు క్రవా రం హైదరాబాద్ ప్రజాభవన్‌లో యాదాద్రి థర్మ ల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ వేలకోట్ల పెట్టుబడి తో ప్రారంభించిన పరిశ్రమ ఒక్కరోజు ఆలస్యమైనా ఆర్థిక భారం తీ వ్రంగా రాష్ట్ర ప్రజలపై పడిందన్నారు. అందరి ఆ శీస్సులతో 2023 డిసెంబర్ 7న ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగా వెనువెంటనే 2024 ఫిబ్రవరిలో మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపించి పర్యావరణ అనుమతులను వెంటనే తీసుకువచ్చామని డిప్యూటీ సీఎం వివరించారు. ఆనాటి నుంచి రోజువారిగా యాదాద్రి పవర్ ప్రాజెక్టు పనులను పర్యవేక్షణ చేస్తూ, ప్రతి వారం ప్రాజెక్టులో పూర్తి చేయాల్సిన పనులకు క్యాలెండర్ నిర్దేశించి ఆ మేరకు పని చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఆ క్రమంలోనే ఇప్పటికే రెండు యూనిట్లను జాతికి అంకితం చేశామని తెలిపారు. ప్రతివారం నిర్దేశించుకున్న పని పూర్తి కాకపోతే ఎందుకు కాలేదని సంబంధిత అధికారులను, ఇంజనీర్లను ప్రశ్నించి పనిని ముందుకు తీసుకుపోయామని తెలిపారు. వీటితోపాటు పవర్ ప్రాజెక్టుకు బొగ్గు సరఫరా చేసేందుకు రైల్వే లైన్, కార్మికులు అధికారులు ఉండేందుకు టౌన్‌షిప్ ఏర్పాటు ఇవన్నీ నిర్దేశిత సమయాన్ని నిర్ణయించుకుని ముందుకు పోతున్నామని తెలిపారు. బీహెచ్ఈఎల్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకుని ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్ పరిసరాల్లోని గ్రామాల్లో ప్రపంచ స్థాయి విద్యను, కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా సిఎస్ఆర్ నిధుల నుంచి అందజేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. పవర్ ప్లాంట్ పరిసరాల్లోని ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ ను ఏర్పాటు చేస్తామని, స్థానిక ప్రజలు ఇబ్బంది పడకుండా , రహదారులు దెబ్బతినకుండా ప్రత్యేకంగా సిసి రోడ్లు, ఫ్లై ఓవర్లు నిర్మిస్తామని తెలిపారు. రహదారుల నిర్మాణ క్రమంలో భూ సేకరణకు అవసరమైన నిధులను మంజూరు చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కొద్ది మంది నాయకులు రాష్ట్ర ప్రజలకు భ్రమలు కల్పించారని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే కరెంటు, కరెంటు అంటేనే కాంగ్రెస్ అని డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వ పెద్దలు సబ్ క్రిటికల్ టెక్నాలజీ తో చేపట్టిన భద్రాద్రి పవర్ యూనిట్ రాష్ట్రానికి గుదిబండగా మారిందన్నారు. దేశంలోనే అత్యున్నత, అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తికి తెలంగాణను కేంద్రంగా చేస్తామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు, 51 లక్షలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను 17 వేల కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వం ఉచితంగా అర్హులకు అందిస్తుందన్నారు. పేదల పక్షాన ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు వేల కోట్లు చెల్లిస్తుందని వివరించారు. ఓవైపు ఉచిత విద్యుత్ పథకాలు, మరోవైపు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ఎన్ని సవాళ్లు ఉన్నప్పటికీ రెప్పపాటు కూడా విద్యుత్ అంతరాయం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. భూ నిర్వాసితులకు ఇచ్చే ఉద్యోగాలను కంప్యూటర్లో పెడితే వారు డౌన్‌లోడ్ చేసుకుని వెళ్ళిపోతారని, సమావేశం నిర్వహించడం డబ్బులు ఖర్చు చేయడం ఎందుకని 10 సంవత్సరాలుగా ఉద్యోగాలు ఇవ్వలేని వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని డిప్యూటీ సీఎం విమర్శించారు. భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇచ్చే కార్యక్రమం మానవ విలువలతో కూడింది, డౌన్లోడ్ చేసుకుని వెళ్ళిపోయేది కాదు, అంతా కలిసి ఒక కుటుంబ సంబంధంతో పండుగల నిర్వహించుకునే కార్యక్రమం అని డిప్యూటీ సీఎం వివరించారు. భూములు కోల్పోయి ఉద్యోగాలు రాక సుదీర్ఘకాలంగా దిక్కుతోచని స్థితిలో ఉన్న వారికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిర్వాసితులు అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని గొప్ప సంకల్పంతో తీసుకున్న నిర్ణయం ఫలితంగా 500 మందికి యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఉద్యోగాలు ఇవ్వగలిగామని డిప్యూటీ సీఎం తెలిపారు.నిర్వాసితులకు ఉద్యోగాల కోసం ప్రస్తుత మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్, నాయకులు గత ప్రభుత్వ హయాంలో తీవ్రంగా పోరాటం చేశారని, వారి సంకల్పం నేడు సాకారమైందని డిప్యూటీ సీఎం అన్నారు. ఉద్యోగాలు పొందిన వారిలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందిన వారు ఉన్నారని తెలిపారు. నాటి యుపిఎ ప్రభుత్వ నిర్ణయంతో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో లక్షలాది మంది గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను అందించారని తెలిపారు.




## క్షత్రియ సమాజ్ సంఘ అభివృద్ధికి కృషి చేస్తా.

### క్షత్రియ సమాజ్ సంఘం నూతన కార్యవర్గానికి ఆత్మీయ సన్మానం.

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఆగస్టు 22.

కోరుట్ల సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ (పట్కారి) సంఘం ఇటీవల నూతన కార్యవర్గం ఎన్నికై ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు దొండి నందులాల్, ప్రధాన కార్యదర్శి శికారి గోపికృష్ణ, కోశాధికారి జమన్ జ్యోతి రాజేంద్ర ప్రసాద్ కార్యవర్గానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎస్.ఎస్.కె భవనంలో సురభి నవీన్ కుమార్ నూతనంగా ఎన్నికైన సభ్యులకు శాలువాలతో ఆత్మీయ సన్మానం చేసి అభినందనలు తెలిపారు. సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధికి క్షత్రియ సమాజ్ ఉన్నతికి తన పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ మాజీ కౌన్సిలర్ ఇందూరి సత్యం న్యాయవాది బోయిని సత్యం మహేష్ నాగరాజు కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెగడపెల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి అడ్లూరి.




కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఆగస్టు 22.

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్. శుక్రవారం రోజున పెగడపెల్లి మండలంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లా అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో,జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు..ఈ సందర్భంగా మొదట లింగాపూర్ గ్రామంలో పర్యటించి ఏం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ నిధుల ద్వారా సుమారు 40 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లను మరియు 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు.అనంతరం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సి ఏం ఆర్ ఆఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 16,30,500 రూపాయల విలువ 53 చెక్కులను,అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం పెగడపెల్లి మండలం ఐతుపెల్లి గ్రామంలో నేషనల్ హెల్త్ మిషన్ కింద 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన హెల్త్ సెంటర్ను అధికారులు నాయకులతో కలిసి మంత్రిగారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదం లో వికలాంగుని మృతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 22

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన బరతాల రాజేందర్ తండ్రి రాములు 30 సంవత్సరాలు కులం పద్మశాలి అనునతను వికలాంగుడు, తేదీ 21 8 2025 రోజున రాత్రి సుమారు10 :30 నిమిషాలకు భరతాల రాజేందర్ అల్లీపూర్ లోని హనుమాన్ గుడి దగ్గర నుండి ఇంటికి పాకుతూ రోడ్డు దాటుతుండగా అదే సమయంలో జగిత్యాల నుండి రాయికల్ వైపు వెళుతున్న ఏపి 15 %ఙ% 0104 నెంబర్ గల ఆర్టీసీ బస్సు అతివేగంగా అజాగ్రత్తగా నడిపి భరతల రాజేందర్ కు తగిలించగా అట్టి వ్యక్తి రెండు కాళ్లకు కుడి చేతికి మరియు ఇతర భాగాలకు బలమైన దెబ్బలు తగిలాయి. వెంటనే చికిత్స గురించి జగిత్యాల ప్రభుత్వ హాస్పిటల్ తరలించగా మెరుగైన చికిత్స గురించి ఎ%శీ%జిమ్ హాస్పిటల్ వరంగల్ తరలించుచుండగా మార్గమధ్యలో గంగాధర చేరుకునేసరికి చనిపోయినాడు. అట్టి ఆర్టీసీ డ్రైవర్ గురించి తెలుసుకొనగా అతను చొప్పరి సారయ్య తండ్రి ఎల్లయ్య మంచినీళ్ల బండ గ్రామం అక్కనపేట మండలం అని తెలిసింది. అని మృతుడి తల్లి బరతాల గౌరమ్మ భర్త రాములు 70 సంవత్సరాలు గ్రామం అల్లిపూర్ అనునామే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయికల్ ఏ ఎస్సై దేవేందర్ తెలిపారు.



## తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు చెట్ల గురించి అవగాహన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 22జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో అడవి శాఖ ఆధ్వర్యంలో గంగాదేవి పార్కులో వన మహొూత్సవంలో భాగంగా ప్రధానమంత్రి మోడీ పిలుపుమేరకు శుక్రవారం రోజు ఏక్ పెడ్ మా కే నామ్( తల్లి పేరు మీద ఒక చెట్టు) నాటడం అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు చెట్ల గురించి అవగాహన కల్పించారు. అనంతరం చెట్లను నాటారు.. ఈ సందర్భంగా రాయికల్ ఎఫ్ ఆర్ ఓ. భూమేష్ మాట్లాడుతూ వాతావరణంలో వస్తున్నటువంటి మార్పుల కారణంగా ఈరోజు మానవుడు ఎన్నో అనారోగ్యాలకు, ఎన్ని రకాల పంటలకు నష్టపోతున్నారనీ, మూగ జీవాలు కూడా ఎన్ని నష్టపోతున్నాయో, దేవుడంటే పకృతి దానికి అనుకూలంగా జీవిస్తే ఆటోమెటిగ్గా అన్ని అందిస్తుందని, ప్రకృతి అత్యాశకు కాకుండా అవసరానికి వాడుకుంటే పకృతితో కలిసి జీవించవచ్చునని, 25 సంవత్సరాల పడిపోయిన చెట్లను మళ్లీనాటి జీవం పోస్తున్నారని పకృతి ప్రేమికుడు సుంకి శాల సత్తయ్య గౌడ్ ను అభినందించారు.. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ రాఘవులు, డిప్యూటీ ఎఫ్ఆర్ఓ పద్మ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కొల్లూరి సంతోష్, మాజీ ఎంపీపీ కాటిపల్లి గంగారెడ్డి, గ్రామ కార్యదర్శి రాజేష్ కుమార్, గ్రామ సేవా సమితి అధ్యక్షులు నల్ల గంగారెడ్డి, మాజీ సర్పంచ్ నిరటి శ్రీనివాస్, నాయకులు కొమ్ముల ఆది రెడ్డి, కొక్కు శేఖర్, కనపర్తి శ్రీనివాస్, పోతవేణి ప్రదీప్ గౌడ్, నాయిని నరేష్ గౌడ్, అనంత స్వామి, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, అటవీ శాఖ అధికారులు, కారోబార్ కిషోర్, తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, పార్కు నిర్వాహన కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఆగస్టు 22 : సనాతన ధర్మ ప్రచార సమితి, కోరుట్ల వారి ఆధ్వర్యంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా నిర్వహించిన "అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ" కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ముందుగా గోపూజ, అన్నపూర్ణ దేవి పూజ అనంతరం జరిగిన అన్న సంతర్పణలో పట్టణం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పాల్గొన్నారు. శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర్ శర్మ నేతృత్వంలో స్థానిక అర్చకులు భానుమూర్తి, దివాకర్ శర్మ వేదోక్తంగా పూజలు నిర్వహించారు. సుమారు 1200 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించి పుణ్యఫలాన్ని పొందారు.ఈ సందర్భంగా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ సనాతన భారత సంప్రదాయంలో భాగంగా పితృదేవతల సంతృప్తి, సమాజంలో భక్తి భావం పెంపొందించే ప్రయత్నంలో ఇలాంటి కార్యక్రమాలు ప్రతి అమావాస్య రోజున కొనసాగుతాయన్నారు.ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలకు, సభ్యులకు, సేవలో పాల్గొన్న భక్తులు, కార్యకర్తలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ముమ్ముందు మరింత పెద్ద స్థాయిలో ఈ అన్నప్రసాద సేవ కొనసాగించాలనే సంకల్పాన్ని ఈ సందర్భంగా సమితి ప్రకటించింది. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్ష కార్యదర్శులు మంచాల



జగన్, బట్టు హరికృష్ణ, అన్న ప్రసాద సేవ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, కన్వీనర్ గంప శివకుమార్, నిర్వాహకులు మంచాల రమేష్, వొటారి చిన్నరాజన్న, అందె శివ ప్రసాద్,పల్లెర్ల మహేందర్, కంటం సదాశివ్, మంచాల రాజలింగం, శ్రీపతి రమేష్, కట్కం రంజిత్, సాడిగె మహేష్, కొండబత్తిని అనంత కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం...

### బీజేవైఎం నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి...

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...

నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో శుక్రవారం రోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముట్టడి సందర్భంగా పోలీసులు బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం దుర్మార్గమని బిజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి ,బిజెపి చండూర్ పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోకుండా పాలనను గాలికి వదిలేసిందని విమర్శించారు.ప్రజా సమస్యలపై పోరాడుతున్న బిజెపి నాయకులను అరెస్ట్ చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుంది అనిఎన్నాళ్లు ఈ అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరుగ్యారంటీలు,420 హామీలను అమలు చేయకుండా ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం




అప్రజాస్వామికమన్నారు.దీన్ని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలన్నారు.ఇప్పటికైనా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే బిజెపి ఆధ్వర్యంలో మరింత ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

## పర్యావరణ పరిరక్షణకై హయత్ నగర్ లో మట్టి గణనాధుల నిలయంగా మారిన వివేకానంద మెడికల్ సెంటర్.

### మట్టి గణపతి విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం.!



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి హయత్ నగర్ ప్రాంతంలో మట్టి విగ్రహాలకు గత తొమ్మిది ఏండ్లుగా ప్రచారం చేస్తూ, చేతి వృత్తులను మరియు వారి కళను ప్రోత్సహిస్తూ.. ఏకంగా వారి సెంటర్లోనే మట్టి విగ్రహాలను అందుబాటులో ఉంచడం ఇది మూడవ సంవత్సరం. పంచభూతాత్వకమైన మన శరీరం పంచభూతాలతో ముడిపడిన తీరును గుర్తు చేస్తూ ఒక ఉత్సవంగా సాగే ఉదంతమే ఈ గణపతి నవరాత్రులు. పర్యావరణ స్పృహే మనల్ని ఆరోగ్యవంతంగా ప్రకృతి సుభిక్షంగా ఉండే విధంగా చేయగలదు. ఇది శాస్త్రీయం కూడా .! భూమి తత్వానికి ప్రతీకగా ఈ మట్టి ప్రతిమను పూజించే సంస్కృతిని మన పూర్వీకులు ఎంతో



శ్రద్ధగా అందించారు. "ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ( పిఒపి) వంటి కృత్రిమ పదార్థాలతో చేసే విగ్రహాల వల్ల నీరు కలుషితం అవుతుంది, మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణం రక్షించబడుతుంది అన్న అంశం పిల్లల్ని సైతం జాగృత పరచడం గమనార్హం. అందుకే 'మట్టి గణేష్' 'క్లే గణేష్' అనేది ప్రస్తుత ట్రెండ్..

## యూరియా అందించడంలో మోడీ ప్రభుత్వం విఫలం

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల జీవితాలతో చలగాటమాడొద్దు

### యూరియా కొరత పైన ఈనెల 25న ఏవో ఆఫీసు ముందు సిపిఎం ధర్నాలు

### సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపు

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి....తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి సరిపడా యూరియాను సరఫరా చేయడంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గోరంగా విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. శుక్రవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్ లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం, సయ్యద్ హాషం ,సిహెచ్ లక్ష్మీనారాయణ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రా రైతాంగానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చిందని దీనివల్ల రాష్ట్రంలో రైతాంగం రోడ్లమీదకి వచ్చి క్యూ లైన్ లో నిలబడి తీవ్రమైన ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం యూరియా కోసం బారులు తీరుతున్నారని అనేకమంది అస్వస్థత గురై గాయాల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం పెట్టుబడిదారులకు ఊడిగం చేసే నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగం పట్ల ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం




తమకేమీ పట్టనట్లుగా కేంద్రంపై నెపం పెట్టి రైతన్నల ఇబ్బందులకు గురి చేయకుండా తగిన సూచనలు సలహాలు ఇస్తూ యూరియా కోసం కేంద్ర ప్రభుత్వం పైన పోరాడాలని కోరారు. ఫర్టిలైజర్స్ డీలర్స్ కూడా యూరియాను బ్లాక్ చేస్తున్నట్టుగా,యూరియా కావాలంటే ఇంకా కొన్ని మందులు ముడిపెట్టి రైతులను ఇబ్బందులు పెడుతున్నట్టు వార్తలు వస్తున్నాయని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. యూరియా సమస్య పరిష్కారానికి ఈనెల 25న జిల్లా వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో అగ్రికల్చర్ ఏవో ఆఫీసుల ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని ఈ పోరాటంలో రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొనాలని వీరారెడ్డి కోరారు.

## గచ్చుబావి దగ్గర జాతీయ రహదారి రోడ్డు కౌంటింగ్ చేసి బస్వాపురం ప్రాజెక్టు నీళ్లను రైతాంగానికి అందించాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి మండలం రాయగిరి పరిధిలోని గచ్చుబాయి దగ్గర జాతీయ రహదారి రోడ్డును కటింగ్ చేసి బస్వాపురం ప్రాజెక్టు నుండి నీళ్లు రావడానికి తీసిన కాల్వను పూర్తిచేసి భువనగిరి మండల పరిధిలోని గ్రామాల చెరువులు నింపి రైతాంగానికి సాగునీరు అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.శుక్రవారం సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో బస్వాపురం ప్రాజెక్టు కాలువ నీళ్లు పోవడానికి గచ్చుబావి దగ్గర జాతీయ రహదారి రోడ్డు కటింగ్ చేసి బ్రిడ్జి నిర్మాణం చేస్తున్న ప్రాంతాన్ని సిపిఎం నాయకత్వం, రైతులతో కలిసి పరిశీలన చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ప్రాజెక్టు నుండి భువనగిరి మండలంతోపాటు వలిగొండ, రామన్నపేట, చౌటుప్పల్, నారాయణపురం మండలాల్లోని రైతాంగానికి సాగునీరు అందించడానికి ప్రధాన కాలువ పూర్తి అయి రెండు, మూడు సంవత్సరాలు గడుస్తున్న భువనగిరి ప్రధాన జాతీయ రహదారి రోడ్డు కటింగ్ చేసి బ్రిడ్జి నిర్మాణం చేసి కాలువ నుండి కింది భాగం నీళ్లు పోవడానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నర్సింహ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రోడ్ కటింగ్ పనులు రెండు సంవత్సరాల నుండి ఎందుకు పూర్తి కావడం లేదని మూడు నెలల్లో పూర్తి చేస్తామన్న స్థానిక శాసనసభ్యులు హామీ ఎందుకు అమలు కావడం లేదని అన్నారు. జిల్లా అధికారులు, కాంట్రాక్టర్ ఎందుకు స్పందించి త్వరితగతిన పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా త్వరితగతిన పనులు పూర్తి చేసి పెంచికల్ పహాడ్, రామకృష్ణాపురం, బాలంపల్లి, రామచంద్రపురం, చందుపట్ల, వీరవెల్లి, గౌస్ నగర్ గ్రామాలకు సంబంధించిన చెరువులు నింపి రైతాంగానికి సాగునీరు అందించాలని సూచించారు. నీరు వస్తే భూమి సాగులోకి వచ్చి రైతులతో పాటు వ్యవసాయ కూలీలకు, వృత్తిదారులకు పనులు దొరుకుతాయని దాని ద్వారా తమ కుటుంబాలను పోషించుకుంటారని తెలిపారు. ఇప్పటికైనా పనులను వెంటనే పూర్తి



చేయాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్ , మండల కమిటీ సభ్యులు సిలివెరు ఎల్లయ్య , పెంచిలపహాడ్ శాఖ కార్యదర్శి సుబ్బురు పోషయ్య , సిపిఎం నాయకులు , రైతులు కొండ మహేష్ , డోప్ప యాదగిరి, డోప్ప రాములు, కోట సోమయ్య, బీమర ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి తో కలిసి పనిచేసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తా

## జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 22 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లో పల్లెల్లో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఆలూరు,వీరాపూర్, ధర్మాజీ పెట్,తాట్లవాయి,కట్కా పూర్, దావన్ పల్లి, వస్తాపూర్, చింతలూరు, బోర్నపల్లి గ్రామాల్లో 1 కోటి 30 లక్షలతో సీసీ రోడ్డు,డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. రాయికల్ మండలం ధర్మాజి పెట్ లో మ్యాకల సరస్వతి రాజిరెడ్డి ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ పనులను పరిశీలించారు. వస్తాపూర్ గ్రామానికి చెందిన రామావత్ లత మోతీలాల్ ల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. బోర్నపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని,ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పల్లె దావఖానాను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మంజూరైన లబ్ధిదారులు కుంటాల ప్రమీల,జంగిలి సునీత,జింక సత్తవ్వ ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసారు. గ్రామంలో డా.బి అర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పనిచేసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తా..రాష్ట్రంలోనే అత్యధిక నిధులు జగిత్యాల కు తీసుకురావడం జరిగింది. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ...అభివృద్ధికి అందరూ సహకారం అందించాలి.రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తా..రాష్ట్రం లో అత్యధిక పల్లె దవాఖానలు జగిత్యాల కు 14 మంజూరు కాగా రాయికల్ కు 6 పల్లె దవాఖాన లు మంజూరు చేయటం జరిగింది. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం కృషి చేస్తుంది. గ్రామ స్థాయిలోనే రోగాన్ని గుర్తించి చికిత్స చేయడమే ప్రభుత్వం ఉద్దేశం.ప్రజలు పల్లె దవాఖాన సేవలు ఉపయోగించుకోవాలి. పల్లె దవాఖాన లకు అదనంగా 3లక్షల నిధులు మంజూరు చేయటం జరిగింది. రోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. మెడికల్ హబ్ గా జగిత్యాల..203 కోట్ల తో నూతన ఆసుపత్రి కూడా మంజూరు అయినది. అత్యధిక ఇందిరమ్మ ఇండ్ల ను జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు చేయటం జరిగింది. మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరుకు కృషి చేస్తా.. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం. దశాబ్ద కాలం తర్వాత నూతన రేషన్ కార్డులు మంజూరు తో సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యం. ఉచిత బస్,కరెంట్,సన్న బియ్యం,రైతు భరోసా ,రుణ మాఫీ పంపిణీ చేస్తూ అనేక సంక్షేమ పథకాలను దేశంలో ఎక్కడాలేని విధంగా అమలు చేస్తున్నామని అన్నారు. సన్న బియ్యం పంపిణీ తో నిజమైన ఆహార భద్రత పేదలు పొందుతున్నారు అని అన్నారు. బోర్న పల్లి బ్రిడ్జి పూర్తి చేయటం తో నేడు కడెం జగిత్యాల కు దూరం తగ్గింది,ప్రజలకు గ్రామానికి బస్సు సౌకర్యం కూడా వచ్చింది. జగిత్యాల రాయికల్ పట్టణానికి అత్యధిక నిధులు మంజూరు చేయటం జరిగింది. దొడ్డు బియ్యం రీసైక్లింగ్ చేసి అమ్మితే జైలుకే అని, పోలీస్,రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ లు ఏనుగు మల్లారెడ్డి, దిటి రాజిరెడ్డి,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్,ఎంపీడీవో చిరంజీవి, ఎంపీఓ, ఏఈ ప్రసాద్,నాయకులు కోల శ్రీనివాస్, రవీందర్రావు, గన్నెరాజిరెడ్డి, ముకీద్, సురేందర్ నాయక్ ,అనుపురం శ్రీనివాస్, జోగినిపెల్లి తిరుపతి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ రావు, నీలి మల్లయ్య,పాదం లత రాజు ,సురేందర్ రెడ్డి, స్నేహలత హరీష్, వెంకటేష్, శ్రీనివాస్ ,మల్లేశం, రాజమౌళి, రవి ,ముజాహిద్,పెంద్రం కవిత శ్రీనివాస్, బీర్స ,రామస్వామి, కిషన్ రావు,ప్రవీణ్ రావు, రాజన్న ,రామ్ రెడ్డి ,రాజశేఖర్, వెంకటేశ్వర రావు, రామచంద్రరావు, మల్లయ్య ,రాజిరెడ్డి, అధికారులు, నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ లో రైతులకు యూరియా కొరత

**- పొలం పనులు విడిచి లైన్లు కట్టాల్సి వస్తుంది**

**- నమ్మి ఓటేస్తే రైతుల నడ్డి విడిచిన రేవంత్ రెడ్డి**

**- బీజేపీ మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్**





కల్వకుర్తి ఆగస్టు 22 వార్త మిర్రర్ ప్రతినిధి:-నమ్మి ఓటు వేసిన రైతులను రేవంత్ సర్కార్ నడ్డి విడిచిందని అన్నారు. ఊర్కొండ మండలంలో బీజేపీ మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్రానికి సరిపడా యూరియాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సరైన రీతిలో వ్యవహరించకపోవడం వలన యూరియా బ్లాక్ మార్కెట్ లో అమ్ముకోవడం వలన రైతులకు యూరియా కొరత రైతులు తీవ్ర ఇబ్బందులకు ఈ సర్కార్ గురి చేస్తుందన్నారు.యూరియా కోసం రైతులు పొద్దస్తమానం ఎరువుల దుకాణాల వద్ద, రైతు ఆగ్రో ఏజెన్సీస్ వద్ద పడుకోవడం అంతా చూస్తున్నదేనన్నారు. రైతులు యూరియా కోసం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితిని ఈ కాంగ్రెస్ సర్కార్ తీసుకొచ్చిందన్నారు.రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి శుక్రవారం మండలంలోని రాస్తారోకో నిర్వహించడం జరిగిందని ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు యూరియాని అందించాలని లేకుంటే భారీ ఎత్తున రైతులతో ఆందోళన చేపడతామని అన్నారు.అనంతరం మండల ఏవో అధికారిని కలిసి రైతులకు ఎరువుల కొరత ఇలా చూడాలని యుద్ధ ప్రాతిపదికన యూరియాని సరఫరా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి,మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, రేపని శ్రీను,కొమ్ము శ్రీను బిజెపి మండల అధ్యక్షులు పూర్ణచందర్ రెడ్డి ఎస్సీ మూర్చ మండల అధ్యక్షులు దుబ్బ రాములు,బూత్ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, కిట్టు, బండి మల్లేష్, ఆంజనేయులు,బండి మల్లేష్, జక్క మల్లేష్,వి.పర్వతాల,రాఘవేందర్ రెడ్డి,కె.రామ్ రెడ్డి,అశోక్ రెడ్డి,సురేష్, వడ్డే యాదయ్య,ధర్మారెడ్డి,గోపి, శివరామిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించాలి: బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్.



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 22....హైదరాబాద్ కమీషనర్ సి.వి. ఆనంద్, ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ డేవిస్, ఇతర ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు శుక్రవారం బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ తార్నాకలోని రైల్వే డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా టిటిఐ బేగంపేట నాగుల అశోక్ మాట్లాడుతూ రోడ్లు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్‌లు లేదా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఉపయోగించే విద్యార్థుల గురించి మాట్లాడటం, రోడ్డు దాటేటప్పుడు ఎల్లప్పుడూ తల్లిదండ్రులు లేదా ఇతర పెద్దల సహాయం తీసుకోవాలి రోడ్లపై ఆడకూడదు, నడవడానికి ఎల్లప్పుడూ ఫుట్‌పాత్‌ను ఉపయోగిస్తారని పేర్కొన్నారు. ఫుట్‌పాత్‌పై నడుస్తున్నప్పుడు వ్యతిరేక దిశలో నడవాలన్నారు. పిల్లలు మీ తల్లిదండ్రులకు ఇతర పెద్దలకు ఎల్లప్పుడూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని చెప్పాలని చూసించారు.బస్సు, ఆటో, కారు ఎక్కేటప్పుడు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. మీరు బాగా చదువుకుని నీ తల్లిదండ్రులను గర్వపడేలా అందరు ఉండాలి అని మరియు రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ మరియు సురక్షితంగా ఉండండి చెప్పారు. ఈ కార్యక్రమం లో ఓయూ సబ్ ఇన్స్పెక్ట ర్ శరత్ చంద్ర, ప్రిన్సిపాల్ డా.సుశీల్,తుకారం, అంబెడ్కర్,డా.సోపన్ కాశినాథ్, జమ్ షడ్ చౌదరి,సుమారుగా 300 విద్యాతులు మరియు బేగంపేట టిటిఐ సిబ్బంది సాయి,ప్రొ. కృష్ణ పాల్గొన్నారు.

## ఆగస్టు 7 నుండి 25 వరకు వాడవాడలా ఘనంగా

# బీపి మండల్ జయంతి ఉత్సవాలు :రాగం నాగేందర్ యాదవ్, బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : బీసీ కమిషన్ చైర్మన్ బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి వారోత్సవాల సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ప్రముఖ బీసీ నాయకులు శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ తో కలిసి బిపి మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించటం జరిగింది. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ.. బీపీ మండల్ ఆశయాన్ని సాధిస్తాం బిపి మండల్ సిఫార్లను వెంటనే అమలు చేయాలి అని నినాదాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది అదేవిధంగా బీపీ మండల్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. విద్యా వైద్యం ఆరోగ్యం కోసం బడుగు బలహీన వర్గాల ప్రజలు లక్షలు లక్షలు రూపాయలు చెల్లించలేరు. బీపీ మండల్ అమరహే నినాదాలతో మనకు సామాజిక రాజకీయ న్యాయం జరిగే వరకు పోరాడుదాం అని ప్రజలకు పిలుపునిచ్చారు.మనదేశం లో పేదలు ఆకలి చావులతో ఆత్మహత్యలతో ముఖ్యంగా వ్యవసాయ దారులు కుటుంబాల ఆత్మహత్యలు పెరిగిపోయినవి. పేదరిక నిర్మూలనలో భాగంగా పేదలకు న్యాయం జరగాలంటే రాజకీయ సామాజిక ఆర్థిక విద్యా వైద్య అన్ని విధాల న్యాయం జరగాలంటే అధికారమే ముఖ్యం. అధికారం సాధించుకుందాం. మన ఐకమత్యమే మనకు బలం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని మనమందరం మన ఓట్లు మనం వేసుకుంటే గ్రామస్థాయి నుంచి ఢిల్లీ వరకు 70 శాతం సీట్లను వార్డ్ మెంబర్ నుండి పార్లమెంట్ మెంబర్ వరకు మనమే గెలుచుకుంటామని గంటపథంగా తెలియజేశారు. మనం ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైంది. బీసీలందరూ కుల సంఘాలను అన్ని విధాల అందర్నీ కలుపుకొని మన ఓట్లు మనం వేసుకోవాలని కేవలం 7. 8 శాతం ఉన్న ఈ అగ్రవర్ణాలు మనల్ని పరిపాలించడమేంటి ప్రజాస్వామ్యంలో మెజార్టీగా ఉన్న మనం మన ఓట్లు మనం వేసుకుంటే అధికారం మనకే హస్తగతం అవుతుంది అని అన్నారు.ప్రత్యేకంగా కొత్త కొత్త సంక్షేమ ఫలాలని ఎంగిలి మెతుకులుగా విసురుతున్నారు. కొత్త విధానాలతో అగ్రవర్ణాలు మనల్ని బానిసలుగా చూస్తూ డబ్బు ఆశ పదవులు ఎర వేసి రకరకాల ఆశలు చూపి మనల్ని ఆడుకొని వాడుకొని విసిరేస్తున్నారు. బీసీలరా ఏకంకండి.పేద లైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ లందరూ అర్థం చేసుకొని మీరు ఏకం కావాలి అగ్రవర్ణాల ఎంగిలి మెతుకుల కోసం ఆశపడరాదు. మీరు అమ్ముడు పోరాదు మన ఓటు మనం వేసుకొని రాజ్యాధికారం సాధిద్దాం మన సమస్యలను ముఖ్యంగా పేదరిక నిర్మూలనను విద్య వైద్యం ఉపాధి ఉద్యోగం అసలైన అన్ని సమస్యలను తీర్చుకుందాం అని పిలుపునిచ్చారు కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ తమ సందేశంలో ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు బహుజన రాజ్యం రావాల్సిందే దానికి సమయం ఆసన్నమైంది ఇన్నాళ్లు మనలో చదువు లేక జ్ఞానం లేక రాజకీయ అవగాహన లేక వెనుకబడి ఉన్నాం.ఇప్పుడు అందరిలో చైతన్యం వచ్చింది అందరూ ఏకం కావాలి అని ఈ బీసీ ఉద్యమాన్ని కొనసాగించండి. నాసహయ సహకారాలు ఎల్లవేళలా తప్పక ఉంటున్నాయని ఆయన తెలియజేయడం జరిగింది ముఖ్యంగా రాబోయేది బీసీల రాజ్యమే అని ఆయన పేర్కొన్నారు. నా వద్దకు విద్య వైద్యం ఎలాంటి సమస్య తీసుకొని వచ్చిన శాయాశక్తుల మీ అందరికీ నేను సహకరించి సహాయం చేస్తానని ఈ బీసీ ఉద్యమంలో ఎప్పుడు కూడా నా మద్దతు ఉంటుందని చెప్పడం జరిగింది. ఇందులో కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ తో పాటు బీసీ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేర్లింగంపల్లి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ బి రమేష్ యాదవ్ప్రధాన కార్యదర్శిబి కృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ బండి రామకృష్ణ గౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బిసి సంక్షేమ సంఘంఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ , ఆర్టీసీ సురేష్ యాదవ్, వడ్డెర సంఘం కిషోర్, పద్మశాలి సంఘం అశోక్, రజక సంఘం రాజేష్, విశ్వకర్మ సంఘం హరి చారి, నాయి బ్రాహ్మణ సంఘం కిషోర్, సైదులు యాదవ్, మణికంఠ, మహిళా మండలి ఈ అమ్మాయి జి అధ్యక్షురాలు సంగమ్మ,విజయలక్ష్మి కొండాపూర్ డివిజన్ అధ్యక్షురాలు, శేరిలింగంపల్లి అధ్యక్షురాలు లలితారాణి, మహిళామణులు అభిమానులు పెద్దలు బీసీ నాయకులు అందరు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించడం జరిగింది.



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 22 : జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం తేదీ: 22.08.2025, శ్రావణ మాసం, శుక్ల పక్షం, ఆఖరి శ్రావణ శుక్రవారం చతుర్ధశి పర్వదినం పురస్కరించుకొని, 60 మంది మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేశారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, మరొక్క మాతను ఎంపిక చేసిన వారి కి చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. యిట్టి చీర బహుకరించిన వారు వడ్లగట్ట గోపి - స్వాతి దంపతులు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, అర్చకుల, చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు స్వాతి, లత, ప్రసన్న, లత, లక్ష్మి, జయ శ్రీ, అన్నపుర్ణ, పద్మావతి, తార, రమ్య, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

### - సిపిఎం టూ టౌన్ కార్యదర్శి పాండు


మిర్యాలగూడ ఆగస్టు 22:-( వార్త మిర్రర్)

పేద ప్రజలు నివసించే స్లమ్ ఏరియాలలో మౌలిక వసతులు లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు డిమాండ్ చేశారు. సిపిఎం అధ్యయన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ప్రకాష్ నగర్ పాత కమ్యూనిటీ హాల్ కాల్వకట్ట వద్ద ఉన్న ఇండ్ల వద్దకు వెళ్ళి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రకాష్ నగర్ లో అత్యధికమంది పేద ప్రజలు నివసిస్తున్నారని నిత్యం కూలి నాలి పని చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. ఆయా ప్రాంతాలలో రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజ్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా రోడ్లన్నీ గుంతల మయంగా ఉన్నాయని అకాల వర్షాల కారణంగా గుంతల్లో వర్షపు నీరు చేరి కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీధి దీపాలు వెలగక అంధకారంలో కాలం వెళ్ల దీస్తున్నారని తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పన కోసం మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గుంతల మయమైన రోడ్లను వెంటనే పూడ్చాలన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు దేశిరాంనాయక్, నిరంజన్, కుంచం లింగయ్య, కంచర్ల ఊర్మిళ, వెంకటయ్య, సుకన్య, శిల్పా, లక్ష్మమ్మ, అంజయ్య, మేకల కాశమ్మ, రాజీలు, యాదమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.



## కనకదుర్గ కాళీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బాలింగ్ గౌతమ్ గౌడ్..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ బస్ బాడీ వద్ద గల కనకదుర్గ కాళీమాత ఆలయ ముఖ్య సలహాదారులు బాలింగ్ గౌతమ్ గౌడ్ కనకదుర్గ కాళీమాత ఆలయంలోని కనకదుర్గ, కాళీమాత, ఆధిపరాశక్తి అమ్మవార్లను కుటుంబసమేతంగా దర్శించు కోని వడి బియ్యం సమర్పించడం జరిగింది, ఈకార్యక్రమంలో నమస్తే శేరిలింగంపల్లి ఎడిటర్ పుట్ట వినయ్ కుమార్ ,కనకదుర్గ కాళీమాత రిజిస్టర్ ఆలయ కమిటీ అధ్యక్షులు ( చేర్మెన్ ) రాచమళ్ళ కృష్ణ గౌడ్, ఇమ్మానియాల్ రాజ్, ఆలయసలహాదారులు ఏకాంత్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు బాబు, సాయికుమార్ యాదవ్, రేఖ,లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ మంత్రులను బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు ఆహ్వానించిన యెలిమేటి అమరేందర్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 22 .. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కని, ఐటీ,రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి డి శ్రీధర్ బాబు ని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బాలాపూర్ గణేశుని దర్శనానికి బాలాపూర్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆహ్వానించిన కాంటెస్టెడ్ ఎమ్మెల్యే టీపీసీసీ కార్యదర్శి యెలిమేటి అమరేంద్ర రెడ్డి ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్యెం నిరంజన్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, పారిజాత,ఎర్ర జైహింద్, టేకుల శశిధర్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, ఎస్ సి సెల్ వైస్ చైర్మన్ బాల లింగం జంగయ్య, మనోహర్, బాను కుమార్ పాల్గొన్నారు.




## ప్రతి విద్యార్థి ప్రశ్నించడం నేర్చుకోవాలి

మిర్యాలగూడ ఆగస్టు 22:-( వార్త మిర్రర్)

ప్రతి విద్యార్థి ప్రశ్నించడం ద్వారా అనేక విషయాలను తెలుసుకోవచ్చని ప్రశ్న ఎక్కడైతే ఉంటుందో సమాధానం కూడా అక్కడే ఉంటుందని తెలంగాణ విద్యా వికాస వేదిక నాయకులు కస్తూరి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక మిర్యాలగూడలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిచయం శాస్త్రీయ దృక్పథం అనే అంశం పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మంత్ర, తంత్రగాళ్ల పేరుతో వచ్చి పేద ప్రజలను మోసం చేస్తున్న వాటిని నమ్మవద్దన్నారు. సామాజికవేత్త డాక్టర్ జె.రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టిక ఆహారం తీసుకోవాలని రోజువారి ఆహారంలో ఆకుకూరలు గుడ్డు పప్పు లాంటివి తినడం ద్వారా శరీరానికి కావాల్సిన ప్రోటీన్స్ విటమిన్స్ అందుతాయని ఆపిల్ కన్నా అరటి మేలు చేస్తుందని లడ్డు కన్నా గుడ్డు మరి ఎంతో మంచిదన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కొండల్ రెడ్డి మ్యాజిక్ ద్వారా సైన్స్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహత కుర్ర కృష్ణకాంత్ నాయక్, ఉపేందర్, ముంతాజ్ బేగం, తావూరియా, సంతోష్, అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబీ రాణి, కాంతయ్య, స్వామి, జానయ్య, లక్ష్మయ్య, జంగయ్య, మీనా, భవాని, సీమ, నస్రీన్, రేణుక, పేరయ్య పాల్గొన్నారు



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 22 ..మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివసించే అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసే విధానంలో స్పష్టత లేకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఒక పద్ధతి, ఒక ప్రణాళిక ప్రకారం చెక్కులు మంజూరు చేసేవారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో అలాంటి స్పష్టత లేకుండా, ఏ నిష్పత్తి ప్రకారం చెక్కులు ఇస్తున్నారో అర్థం కావడం లేదు. ఇప్పటికే రెండు సంవత్సరాలు గడిచిపోయినా ఇంకా ప్రజలకు తగిన సమాచారం ఇవ్వలేదు. కనీసం ఇకనైనా ప్రభుత్వం ఒక పద్ధతి, ఒక నిష్పత్తి ప్రకారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కమలానగర్ లో ఘనంగా వరలక్ష్మీ వ్రతం మహోత్సవం

**- మహిళా సంఘం అధ్యక్షురాలు మోతే పులమ్మ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వరలక్ష్మీ వ్రత మహోత్సవం**

ఎల్బీనగర్, 22 ఆగస్టు : శ్రావణ మాసం పురస్కరించుకుని వనస్థలిపురం, కమలానగర్‌లో వరలక్ష్మీ వ్రతం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కమలానగర్ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు మోతే పులమ్మ రెడ్డి వారి కార్యవర్గ సభ్యురాళ్ల ఆధ్వర్యంలో నిర్వహించిన వరలక్ష్మీ వ్రత మహోత్సవంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంక్షేమ సంఘం నాయకులు మరియు సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు, శుక్రవారం కమలానగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఈ వ్రతంలో కాలనీ నివాసులు, మహిళలు, సీనియర్ సిటిజన్లు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, తాంబూలం స్వీకరించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి, సహకరించిన వారికి కమలానగర్ మహిళా సంక్షేమ సంఘం సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## మాజీ కార్పొరేటర్ రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 22 .. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 39వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మదారి రమేష్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జన్మదినోత్సవం సందర్భంగా రమేష్ తన అభిమాన నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి చే కొత్త కారును ప్రారంభింపజేసి, ఆమె చేతుల మీదుగా టెస్ట్ డ్రైవ్ చేయించడం విశేషం.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సీను నాయక్, సామ మహేందర్ రెడ్డి, పల్లె జంగయ్య, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సోషల్ మీడియా బృందం సభ్యులు సిలివెరీ సాంబశివ, వాసు బాబు, ప్రభాకర్, ఆదిల్ అలీ పాల్గొన్నారు.

# డిజే లకు ఎలాంటి అనుమతులు లేవు పూర్తిగా నిషేధం..

**మండపం వద్ద విద్యుత్ తీగలతో జాగ్రత్తలు పాటించాలి..**

**చౌటుప్పల్ ఏసీపి పి.మసుదన్ రెడ్డి**








వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 22

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బి ఆర్ కె ఫంక్షన్ హాల్ లో గణేష్ ఉత్సవాల నిర్వహణపై ఎస్ఓటి అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి, చౌటుప్పల్ ఏసీపి పి.మసుదన్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. తనంతరం మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం డీజీలకు అనుమతి లేదని ఏసిపి పి.మసుదన్ రెడ్డి అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే డీజే ఆపరేటర్లపై కేసులు నమోదు చేసి వాహనాలను సీల్ చేస్తామని అన్నారు.గణేష్ విగ్రహ ఏర్పాటు కోసం ప్రజల నుండి డబ్బులను బలవంతంగా వసూలు చేయరాదు. గణేష్ మండపాలను ఎవరికి,ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారికి సమాచారం ఇవ్వవలెను.గణేష్ మండళ్ల వద్ద సందర్శించే మహిళలపై, యువతులపై" ఈవ్ టీజింగ్" జరుగకుండా చూడవలెను.ప్రజలకు అసౌకర్యం కలుగకుండా డి.జె / డి.జె మిక్సర్స్ / హైఫిడిలిటి ( హైఫై ) సౌండ్సిస్టమ్ ఇక్విప్మెంటు విషయంలో చాలా జాగ్రతలు వహించాలి. కొద్ది మంది ఇండ్లలో గుండె జబ్బులు గలవారు, బి.పి గలవారు, వయసు పై బడిన వృద్దులు ఉంటారు. మరియు చదువుకునే విద్యార్థులకు ఆటంకము కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇట్టి సౌండ్ 12 డిసైబెల్స్ దాటి ఉండరాదు.రాత్రి 10-00 గంటలకు " లౌడ్ స్పీకర్లు" ఆఫ్ చేయాలి. ఈ విషయంలో సుప్రీంకోర్టు నిబంధనలను పాటించాలి. లేని యెడల చట్టరిత్య చర్యలు తీసుకొనబడును.డి.జే లు పూర్తిగా నిషేదం తీసుకోవాలి. మైక్ పర్మిషన్ కోసం సంబంధిత ఎ.సి.పి ని సంప్రదించి తప్పని సరిగా పర్మిషన్ తీసుకోవాలి.విధ్యుత్ సరఫరా ఆగకుండా వీధి దీపాలు వెలిగేటట్లు చూడవలెను. షార్టు సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరు ను ఉపయోగించాలి.ప్రజలకు అసౌకర్యం కలుగజేసే ఎటువంటి చిన్న సమాచారాన్ని అయిన మీ దగ్గరలోని పోలీసులకు తెలుపండి. లేదా డయల్ 100 కు ఫోన్ చేయగలరు. ప్రతీ గణేష్ మండలి వద్ద ఉదయం వేళలో మరియు రాత్రి వేళలో ఇద్దరూ లేదా ముగ్గురికి తక్కువ కాకుండా తమ కమిటీ మెంబర్ల ను మండలి వద్ద ఉంచవలెను. పోలీస్ వారు చెకింగ్ కు వచ్చినప్పుడు ప్రతీసారి కనబడవలెను. మండపము దగ్గర అసాంఘిక చర్యలు లేకుండా చూసుకోనవలయును.ప్రతి గణేష్ మండలి దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. అపరిచిత " వ్యక్తుల గూర్చి సమాచారం ఈ కార్యక్రమంలో ఎస్ఓటి అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి, ఏసిపి పి.మధుసూదన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ జి. మన్మధ కుమార్, ఎస్సైలు కనకటి యాదగిరి, కృష్ణ మాల్, రమేష్, నర్సిరెడ్డి, ఉపేందర్రెడ్డి, అజయ్ భార్గవ్, మున్సిపల్ కమిషనర్ వెంకట్రాంరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మెన్ ఉబ్బు వెంకటయ్య మండల ప్రజా ప్రతినిదులు,పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్ లో ఘనంగా చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు

**చిరంజీవి అభిమాన,సేవాసమితి అధ్యక్షులు పాలకూర్ల యాదయ్య గౌడ్(సూర్య) ఆధ్వర్యంలో**



సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 22( వార్త మిర్రర్ ): నారాయణపురం మండల కేంద్రంలో పద్మ విభూషణ్,జాతీయ ఉత్తమ నటుడు,మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో నారాయణపురం స్థానిక చౌరస్తాలో ఆయన అభిమానులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి,కేక్ కట్ చేయించి మెగాస్టార్ చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పాలకూర్ల యాదయ్య గౌడ్,(సూర్య),మాట్లాడుతూ చిరంజీవి బ్లడ్ బ్యాంకు ను ఏర్పాటు చేసి ఎంతోమంది అనారోగ్యాలకు రక్తదాన శిబిరాలు నిర్వహించారని,ఎంతోమంది పేదలకు మేలు చేశారని తెలియజేశారు.ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దూసరి నారాయణ గౌడ్,సురపెల్లి శివాజీ,దూసరి వెంకటేష్ గౌడ్,సంస్థాన్ నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ,పల్లె ఆనంద్ గౌడ్,వీరమల్ల వెంకటేష్ గౌడ్,రాసాల ఆంజనేయులు సాగర్,ఓరుగంటి లింగస్వామి,బద్దం లింగస్వామి (స్టాలిన్), సికిలమెట్ల ప్రభాకర్,పత్రిక విలేఖరి సింగం కృష్ణ,చిలివేరు శంకర్, జనగాం నరసింహ్మా, వడ్డేపల్లి రాములు,గొల్లూరి మహేష్,రాపర్తి బిక్షం గౌడ్,చెరుకుపల్లి నారాయణ, అభిమానులు,ప్రజలు, తదితరులు,పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రుల మండపాల వద్ద పారిశుద్ధ్య పనులు, వీధి కుక్కల నియంత్రణకు తగు ఏర్పాట్లు చేయాలి

**- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్**





మిర్యాలగూడ ఆగస్టు 22:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో వీధి కుక్కల నియంత్రణకు, వినాయక చతుర్థి నవరాత్రుల ఉత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక మునిసిపల్ సమావేశ హాలులో జరిగిన సిబ్బంది, వార్డు ఆఫీసర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునిసిపల్ ప్రత్యేక అధికారి అయిన జిల్లా అదనపు కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ఈ మేరకు ఆదేశించారని, అందుకు ఆయా వార్డు ఆఫీసర్లు తమ వార్డుల్లో వీధి, పెంపుడు కుక్కలను గుర్తించాలని కోరారు. వీధి, పెంపుడు కుక్కల నియంత్రణకు, వాటికీ వ్యాధి నిరోధకత ఉండే విధంగా స్టేరిలైజేషన్ కై స్వతంత్ర సొసైటీ తో ఒప్పందం జరిగిందని ఆయన అన్నారు. పెంపుడు కుక్కల యజమానులను సంప్రదించి వాటికి వ్యాధి నిరోధక ఇంజక్షన్, సంతాన నియంత్రణ ఇంజక్షన్లు ఇవ్వాలని కోరారు. గణేష్ నావరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా కార్యాలయంలో కంట్రోల్ రూం, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్టు ఏమైనా ఇబ్బందులుంటే తెలపాలన్నారు. అన్ని వార్డులతో పాటు గణేష్ మండపాల వద్ద పారిశుద్యం ప్రతి రోజు నిర్వహించాలని కోరారు. మండపాల బురద కాకుండ మొరం పోయాలని ఆదేశించారు. అన్ని వార్డుల్లో వీధి దీపాలు పెట్టాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానశ్వరి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఎఇ నవీన్, పర్యావరణ ఇంజనీర్ శ్వేత, ఆర్ఐ, వార్డు ఆఫీసర్స్, వర్క్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ రుణాలు బంధన్ బ్యాంక్ అందిస్తుంది

**- మేనేజర్ అనిల్**



మిర్యాలగూడ ,ఆగస్టు 22:-( వార్త మిర్రర్)

కేంద్ర ప్రభుత్వం పేద మధ్య తరగతి కుటుంబాలకు అందించే రుణాలు, ఆర్థిక సహకారాలను తమ బ్యాంకు ద్వారా లబ్ధిదారులకు సేవలు అందిస్తున్నామని పట్టణ బంధం బ్యాంక్ మేనేజర్ ఏపూరి అనిల్ తెలిపారు. హౌసింగ్ బోర్డులోని బ్యాంకు కార్యాలయంలో 10వ వారికోత్సవం సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు గృహ, వ్యాపార అవసరాలకు రుణాలు కూడా అందజేస్తున్నామన్నారు. ముఖ్య అతిథి ఏరియా మేనేజర్ జుంజునూరి హరీష్ మాట్లాడుతూ వినియోగదారులకు అన్ని రకాల సేవలు అందించడంలో తమ బ్యాంకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. బంధన్ బ్యాంక్ ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే పీఎంజేడీవై, పీఎంజే జెబివై, పీఎంఎస్బిఐ వంటి పథకాల ద్వారా అందించే సేవలు వివరించి భీమాల గురించి వివరించారు. ప్రతి మనిషి ఆర్థిక లావాదేవీలకు సంబంధించి బ్యాంకులకు అవసరమయ్యే సిబిల్ స్కోర్ గురించి తెలిపి లేకపోతే వచ్చే నష్టాలు తెలిపారు. అలాగే బంధన్ అందించే ఫిక్స్, రికరింగ్ డిపాజిట్ సేవలు, రుణాల గురించి తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది ఉమ, వెంకటేష్, గోపి, సందీప్, మతీన్, శిరీష, రాజేష్ బ్యాంక్ ఖాతాదారులు పాల్గొన్నారు.



## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు ఆహ్వానించిన పారిజాత నర్సింహారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 22 .. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున జరిగే గణేష్ ఉత్సవాలకు రావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని రావాలని ఆహ్వానించడం జరిగింది శుక్రవారం బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి బాలాపూర్ గణేశుని దర్శనానికి బాలాపూర్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆహ్వానించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్ రెడ్డి, నాయకులు ఎల్మెటి అమరేందర్ రెడ్డి, ఎర్ర జైహింద్, బాలింగని జంగయ్య, టేకుల శశిధర్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, నరహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సబితా ఇంద్రారెడ్డి ని కలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 22 .. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 36వ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పడిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అసోసియేషన్ భవిష్యత్ ప్రణాళికలు, కాలనీలో అభివృద్ధి అవసరాలు గురించి ఎమ్మెల్యే తో చర్చించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పన్నాల తులసి రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు పాలమూరు రాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొత్త రాజేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు పగిళ్ల వెంకటేష్, కోశాధికారి బైకారులు మురళీధర్ రెడ్డి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.